# శ్రీరామచంద్రా విద్యా సంస్థ
# అధ్యాపకుడి చికిత్స కోసం విరాళాల సేకరణ

చెన్నై, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక పోరూరులోని శ్రీరామచంద్ర ఉన్నత విద్యా పరిశోధనా సంస్థ అధ్యాపకుడి చికిత్స కోసం పూర్వ విద్యార్థులు విరాళాల సేకరణకు నడుంబిగించారు. ఆ విద్యా సంస్థ బయో ఇన్ఫర్మేటిక్స్ శాఖలో డాక్టరేట్ పొంది అధ్యాపకుడిగా పనిచేస్తూ, వెన్నెముక వ్యాధితో అవయవాలు కదిలించలేక వీల్‌చైర్‌కే పరిమితమైన డాక్టర్ పీఏ అభినంద్‌కు చికిత్స అందించేందుకు ఆ విద్యాసంస్థ పూర్వవిద్యార్థులు, ఆ సంస్థ పరిశోధనా సంస్థ విద్యార్థుల సంఘం ప్రజల నుంచి విరాళాలు సేకరించేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం అభినంద్‌కు శ్రీరామచంద్రా వైద్య సంస్థ న్యూరాలజీ విభాగం అధ్యక్షుడు డాక్టర్ వి.శంకర్ చికిత్సందిస్తున్నారు. ప్రస్తుతం ఆయనకు రేడియేషన్‌తో పాటు విదేశీ మందులతో చికిత్సందించడానికి రూ.70లక్షలు అవుతుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన అభినంద్ లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి చికిత్సలు పొందలేని స్థితిలో ఉన్నారని తెలుసుకుని పూర్వవిద్యార్థులు, పరిశోధనా సంస్థ విద్యార్థులు ప్రజల నుంచి విరాళాలు సేకరించడానికి సిద్ధమయ్యారు. ఆ అధ్యాపకుడి చికిత్సల కోసం దాతలు www.impactguru.com/fundraiser/donate-to-dr-abhinand-ponneri-adithavarman వెబ్‌సైట్ ద్వారా తగు వివరాలు తెలుసుకుని ఆర్థిక సాయం అందించవచ్చని పేర్కొన్నారు.



వీల్‌చైర్‌లో కదలలేని పరిస్థితిలో ఉన్న అభినంద్